క్లుప్తంగా

సీఎం,మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

రాయికల్: మండలంలోని జగన్నాథ్ పూర్, బోర్నపల్లి గ్రామాల మధ్య వంతెన నిర్మాణం కోసం రూ.17.5 కోట్ల నిధులు మంజూరు చేయడంతో ఆదివారం పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, గిరిజన గ్రామాల ప్రజలు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్, మాజీ మంత్రి జీవన్ రెడ్డిల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాల కల వంతెన నిర్మాణం నెరవేరుతుందన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మండల అధ్యక్షుడు జలేందర్‌రెడ్డి, యూత్ జిల్లా నాయకులు కోయ్యడి మహిపాల్‌రెడ్డి,రాకేష్‌నాయక్,కోడిపెల్లి అంజనేయులు, పరాచశంకర్, లక్ష్మణ్, పెందూరి మారుతి, గిరిజన గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు



భూమిపూజలో పాల్గొన్న నాయకులు

మెట్‌పల్లి: అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశల వారీగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, కమిటీ సభ్యులు కొమిరెడ్డి లింగారెడ్డి అన్నారు. పట్టణంలోని 11వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ వార్డులో అర్హులను గుర్తించారని, వారందరికీ ఇళ్లను మంజూరు చేయడం జరుగుతోందన్నారు. లబ్ధిదారులు పనుల్లో జాప్యం చేయకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ ప్రేమలత, ఏశాల శేఖర్, హైమ, రజిత, లక్ష్మి పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

మెట్‌పల్లి: నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమానులపై చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జెట్టి నరేశ్ ఆదివారం డిమాండ్ చేశారు. పలువురు యాజమానులు అధికంగా ఫీజులు వసూలు చేయడమే కాకుండా పాఠశాలల్లోనే పుస్తకాలు, ఇతర సామగ్రిని అమ్ముతున్నారన్నారు. వీటి విషయంలో అడ్డగోలుగా వసూలు చేస్తూ తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇలాంటి వాటిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

వాహనాలు నడిపే వారికి లైసెన్స్ ఉండాల్సిందే

జగిత్యాలక్రైం: వాహనాలు నడిపే వారికి తప్పనిసరిగా లైసెన్స్ ఉండాల్సిందేనని జగిత్యాల రూరల్ ఎస్సై సదాకర్ అన్నారు. ఆదివారం జగిత్యాల అర్బన్ మండలం ధరూర్‌లో విస్తృత వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ వాహనదారుడు వాహన డాక్యుమెంట్లతో పాటు, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.

ఎంఐఎం పార్టీ బలోపేతానికి కృషి



పార్టీ కార్యాలయం వద్ద నాయకులు

కోరుట్లటౌన్: ఎంఐఎం పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరుట్ల పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ రఫీ అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కొత్తగా పార్టీలో చేరిన యువకులకు కండువాలు కప్పారు.ఏ రాజకీయ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా ఎక్కువ స్థానాలకు పోటీ చేస్తామని తెలిపారు. కోరుట్ల, మెట్‌పల్లి బల్దియాల్లో పార్టీ జెండా ఎగురవేసేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫలితమివ్వని బడిబాట

- 50 మంది విద్యార్థులు మాత్రమే అడ్మిషన్
- ఇంటింటా ప్రచారం చేసిన ఉపాధ్యాయులు



పెగడపల్లి: బడిబాటలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

పెగడపల్లి: ఈ నెల 6 నుంచి 19 వరకు సర్కార్ బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా సర్కార్ బడుల్లో విద్యార్థులను చేర్పుకునేందుకు ఉపాధ్యాయులు గ్రామాల బాట బట్టి పాఠశాలల్లో కల్పిస్తున్న మౌలిక వసతులు వివరిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి పిల్లలను చేర్పించాలని కోరారు. గతంలో మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన చేపట్టారు. ప్రస్తుతం అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసి పాఠశాలల్లో మరిన్ని వసతులు కల్పిస్తున్నారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం అనేక వసతులు కల్పిస్తున్న అనుకున్న స్థాయిలో విద్యార్థుల నుంచి ప్రవేశాలు రాక పోవడంతో తాము తలలు పట్టుకునే పరిస్థితి నెలకొంటుందని ఉపాధ్యాయులు వాపోతున్నారు. ప్రభుత్వం బడిబాట ప్రారంభించడానికి ముందే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులు చేజారిపోకుండా చూసుకున్నారు. ఉపాధ్యాయులపై లేని పోని ఆరోపణలు చేసి విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకుని ప్రభుత్వ పాఠశాలల అడ్మిషన్లు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తీసుకుంటున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలీఫైడ్ టీచర్లు, నాణ్యమైన బోధన చేస్తున్నామని, ప్రభుత్వం విద్యార్థులకు అన్ని రకాలుగా మౌలిక వసతులు కల్పిస్తుందని ప్రచారం చేసిన ప్రవేశాల సంఖ్య పెరగక పోతుండటంతో తాము ఏమి చేయాలోనని ఉపాధ్యాయులు నిరాశకు లోనవుతున్నారు.

మండలంలో 50 మంది అడ్మిషన్లు

బడిబాటలో భాగంగా మండల వ్యాప్తంగా ఈ నెల 6 నుంచి 19 వరకు బడిబాట నిర్వహించారు. మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాలలో 8వ తరగతి వరకు ఇంగ్లిష్ మీడియం నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం బడిబాటలో భాగంగా మండలంలో ప్రాథమిక స్థాయిలో 24 మంది, ప్రాథమికోన్నత స్థాయిలో 26 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారు.

సర్కార్ పాఠశాలల్లో అన్ని వసతులు



సర్కార్ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుంది. పాఠశాలల్లో ఉపాధ్యాయుల నైపుణ్యత, వసతుల కల్పన, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, నోట్ బుక్కులు పంపిణీ వంటి అన్ని విషయాలు విద్యార్థుల తల్లిదండ్రులకు బడిబాటలో ఉపాధ్యాయులు వివరించారు. సర్కార్ బడుల్లో కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.

– సులోచన, మండల విద్యాధికారి



ముత్యాల పోచమ్మ బోనాల ఊరేగింపులో భక్తులు



కోరుట్లలో పెద్దమ్మ తల్లి బోనాలు

ఘనంగా బోనాల జాతర

కోరుట్లటౌన్: అమ్మా..తల్లీ చల్లంగా చూడమ్మా.. అంటూ కోరుట్ల పట్టణంలో పెద్దమ్మ తల్లికి, చిన్న మెట్‌పల్లిలో ముత్యల పోచమ్మ అమ్మవారి బోనాల జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్ల మధ్య పోతరాజు విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. భక్తి శ్రద్ధలతో మహిళలు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనం తీశారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి పిల్లా పాపలను మంచిగా చూడాలని కోరారు.

బంగారు పెద్దమ్మ బోనాలు

మెట్‌పల్లి: పట్టణంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బంగారు పెద్దమ్మ తల్లి బోనాల జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కులస్తులందరూ బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి తరలివెళ్లారు. ప్రత్యేక పూజలు చేసి బోనాలను సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు.



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న ముదిరాజ్‌లు

పెద్దమ్మ తల్లికి బోనాలు

జగిత్యాలరూరల్: జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట మాల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పెద్దమ్మ తల్లి బోనాల జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకుని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి హన్మాజీపేట శివారులోని పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద మొక్కులు చెల్లించుకున్నారు.

రజక సంఘం నూతన కార్యవర్గం



నూతన కార్యవర్గం

జగిత్యాలటౌన్: జగిత్యాల పట్టణ రజక సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా గుండారపు రవీందర్, ప్రధాన కార్యదర్శిగా సట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా మరిపెల్లి రమేశ్, కోశాదికారిగా మతులాపురం మహేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేస్తామన్నారు.

వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ..

కోరుట్లటౌన్: పట్టణంలో అల్లమియ్య గుట్ట వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ కార్యవర్గంను ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శేఖ్ షబ్బీర్, ఉపాధ్యక్షుడిగా రహీంపాషా, కార్యదర్శులగా మహ్మద్ అన్వర్,అహ్మద్ హుసేన్, ముఖీద్, కోశాధికారిగా రియాజ్ ఖురేషి, షోయబ్, న్యాయ సలహాదారులుగా ఎం.డి ఫసియోద్దీన్‌లతోపాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిని పలువురు సన్మానించారు.

బంజారా సేవా సంఘ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రమేష్ నాయక్

రాయికల్: ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాయికల్ మండలం చింతలూరు గ్రామానికి చెందిన బానోతు రమేశ్ నాయక్ ను ఏకగ్రీవంగా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు భూక్య గోవిందు నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రమేశ్ నాయక్ మాట్లాడుతూ బంజరాల సమస్యల సాధన కోసం కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు అజ్మీరా శ్యామ్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

లయన్స్‌క్లబ్ కార్యవర్గం



లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం

ధర్మపురి: మండల లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ముఖ్య అతిథులుగా ఇన్‌స్టాలేషన్ అధికారి మొదటి జిల్లా గవర్నర్ మోర బద్రేశం, రీజియన్ చైర్మన్ కామిని శ్రీనివాస్ హాజరు కాగా వారి సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మామిడాల రవీందర్, కార్యదర్శిగా సజ్జారావ్, క్యాషియర్‌గా పప్పుల శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని పలువురు సన్మానించారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి

కథలాపూర్: లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని కథలాపూర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భూషణరావుపేట గ్రామానికి చెందిన గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శిగా పెగ్గెర్ల గ్రామానికి చెందిన జవిడి ప్రతాప్‌రెడ్డి, కోశాధికారిగా బొమ్మెన గ్రామానికి చెందిన పిడుగు ప్రసాద్ రెడ్డి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా రెండో గవర్నర్ చంద్రప్రకాశ్, సలహాదారులు శివప్రసాద్, సురేశ్, మండల ప్రతినిధులు నాగం భూమయ్య, ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, కొమ్ముల కిషన్ రెడ్డి, సంజీవ్‌రెడ్డి, సతీశ్‌గౌడ్, జనార్ధన్‌రెడ్డి, సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సురేందర్

సారంగాపూర్: పోలాస హాస్టల్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మండలంలోని అర్పపల్లి గ్రామానికి చెందిన సాలు సురేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సమావేశమైన సభ్యులు ప్రధాన కార్యదర్శిగా మద్దెల ప్రభులింగం, కార్యదర్శిగా చిలివేరి రామచంద్రం, సంయుక్త కార్యదర్శిగా కాసనగొట్టు నర్సింగం, కోశాధికారిగా పన్నాల గంగారెడ్డి నియమితులయ్యారు.

ప్రజలకు సుపరిపాలన బీజేపీ ఘనతే

కథలాపూర్: దేశంలో ప్రజలకు 11 ఏళ్ల సుపరిపాలన అందించిన ఘనత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానిదేనని మండల బీజేపీ నాయకులు అన్నారు. మండలంలోని చింతకుంటలో ఆదివారం బీజేపీ నాయకులు వికసిత్ భారత్ అమృత్ కాల్ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా 11 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను బీజేపీ నాయకులు పంపిణీ చేశారు. గ్రామ కూడళ్ల వద్ద ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు కోరుట్ల రాజేశ్, జక్కని శ్రీహరి, ఆరె శివ, మార్క లక్ష్మీరాజం, గంగాధర్ పాల్గొన్నారు.



కరపత్రాలను పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పెగడపల్లి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామ స్థాయిలో విస్తతంగా ప్రచారం చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మల్రిపల్లి సత్యం అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షుడు పల్లె మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం కార్యవర్గం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వానికి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 'వికసిత్ భారత్ కా అమృత్ కాల్' కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మంచి పాలన, పరివర్తనే లక్ష్యంగా ముందుకు వెళ్లుతూ వివిధ రంగాల్లో వేగవంతమైన మార్పు సాధించిన ఘనత మోదీకి దుక్కుతుందని పేర్కొన్నారు. మండలంలోని అన్ని బూత్‌లలో మోదీ 11 ఏళ్ల సుపరిపాలన సందర్భగా బూత్‌లో 11 మొక్కల చొప్పున నాటి బీజేపీ చేపట్టిన సంస్కరణలను ప్రజలకు వివరించాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనసూయ, నాయకులు కొమురెల్లి, బాబు, రామ్, గట్టయ్య, మల్లేశం, సాయికృష్ణ, సతీశ్, హరీశ్, కుమార్, అంజన్న, నరేందర్, కనకేశ్, సాగర్, శివ తదితరులు పాల్గొన్నారు.



కథలాపూర్: మండలంలోని చింతకుంట గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం భవనం అసంపూర్తి నిర్మాణంలో ఉంది. ఈ భవనం నిర్మాణానికి ఉపాధిహామీ పథకం నిధులు మంజూరైనప్పటికీ పనులు పూర్తి చేయలేదు. అధికారులు చొరవ చూపి గ్రామపంచాయతీ భవనం నిర్మాణం త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
జగదీశ్వర్, పీఆర్,ఏఈ కథలాపూర్, సెల్ నంబర్: 9100853882

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకే ఆరోపణలు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

వెల్గటూర్ : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రభుత్వంపై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఆదివారం రోజు రాజారాంపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. శనివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పోలీసులపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన ఆరోపణలను ఖండించారు. గడిచిన 18 నెలల్లో సుమారు 27 లక్షల రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోసా లాంటి పథకాల అమలు చూసి బీఆర్‌ఎస్ నాయకులు ఓర్చుకోలేక పోతున్నారని, గత ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసింది మరిచి ఇప్పుడు ఆరోపణలు చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఒక్క అక్రమ కేసు కూడా నమోదు చేయలేదని, ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలకు కూడా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసామని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ మండలాల అధ్యక్షులు, శైలేందర్‌రెడ్డి, దినేష్ కుమార్, నిశాంత్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, వేముల సుభాష్, రాములు, గెల్లు శ్రీనివాస్, శ్రీకాంత్‌రావు పాల్గొన్నారు.

అంబేడ్కర్ వల్లే నిమ్న వర్గాల హక్కులకు రక్షణ



అంబేడ్కర్‌కు నివాళి అర్పిస్తున్న కాంతారావు, నాయకులు

జగిత్యాలటౌన్: అంబేడ్కర్ ముందు చూపు వల్లనే నిమ్న వర్గాల హక్కులకు రక్షణ లభించిందని ప్రజాసంఘాల జేఏసీ నాయకుడు అనంతుల కాంతారావు అన్నారు. ప్రభుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తహసీల్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ అందించిన అమూల్యమైన సేవలు, వారి ఆలోచనలు, ఆశయాలను స్మరించుకోవడం మనకు దక్కిన అపూర్వ గౌరవమని తెలిపారు. ప్రతీపౌరుడు అంబేద్కర్ ఆలోచనా విధానంతో ముందుకు సాగాలని అనంతుల కాంతారావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిక్కీ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్యాం, మద్దెల నారాయణ, చిత్తారి ప్రభాకర్, నకుమల్ల నారాయణ, జువ్వాజి శంకర్, కంటె అంజయ్య, లచ్చయ్య, అంబేడ్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

మల్లాపూర్: కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు పోరాడాలని బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఆదివారం మల్లాపూర్ బీజేపీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వేంపల్లి గ్రామానికి చెందిన 50 మంది మున్నూరుకాపు సంఘం సభ్యులు బీజేపీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, బీజేపీ ప్రజల పక్షాన క్షేత్రస్థాయి నుంచి పోరాడుతుందని హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికలు కాంగ్రెస్, బీజేపీ మధ్యనే పోటీ ఉంటుందన్నారు. కార్యకర్తలు బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు గుండు భూమాగౌడ్, లవంగ శివకుమార్, నాయకులు దివాకర్‌రెడ్డి, అంజిరాజ్, గడ్డం నర్సారెడ్డి, మున్నూరుకాపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మృతదేహానికి నివాళి

మల్యాల: మండలంలోని పోతారం గ్రామానికి చెందిన కొండపల్కల దామోదర్‌రావు ఆదివారం అనారోగ్యంతో మృతిచెందగా, ఆయన మృతదేహానికి చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ కొండపల్కల రాంమోహన్ రావు, ఎడిపెల్లి అశోక్, మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, నాయకులు కోటేశ్వర్‌రావు ఉన్నారు.

వైద్యశిబిరం

సారంగాపూర్: మండలంలోని అర్పపల్లిలో ఓ ప్రైవేటు ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించి 300 మందికి వైద్య పరీక్షలు, ఉచితంగా మందుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రణయరెడ్డి, డాక్టర్ స్వాతి, శిబిర నిర్వాహకులు గోపాల్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.